దీక్షా దివస్‌కు అన్ని ఏర్పాట్లు చేశాం

- రాష్ట్రస్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయగౌడ్
- పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు
- గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కురువ విజయ్‌కుమార్

గద్వాల, నవంబర్ 28 : జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించే దీక్షా దివస్‌కు సంబంధించిన ఏర్పాట్లను గురువారం రాష్ట్రస్పోర్ట్స్ అథారటీ మాజీ చైర్మన్ ఆంజనేయగౌడ్, బీఆర్ఎస్ నాయకులు నాగర్‌దొడ్డివెంకట్రాములు, హన్మంతునాయుడు, కురువ పల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ దీక్షా దివస్ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. దీక్షా దివస్ కార్యక్రమంలో పెద్దఎత్తున తెలంగాణ వాదులు, కార్యకర్తలు, నాయకులు, విద్యార్థులు, మేధావులు, ప్రజలు పాల్గొంటున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు సమిష్టి కృషితో దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని సిద్ధం చేశామన్నారు. తెలంగాణ ఉద్యమం మొదలుకొని రాష్ట్ర సాధన వరకు కేసీఆర్ చేసిన ఉద్యమాలను ఈ దీక్ష ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల వారు ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గ్రామాల్లో డాక్టర్ కురువ విజయ కుమార్ దీక్షా దివస్ కార్యక్రమాన్ని ప్రజలకు వివరించడానికి ధరూర్, కేటీదొడ్డి మండలంలోని మార్లబీడు, నీలహల్లి, తుమ్మలచెరువు, బస్వాపురం, రంగాపురం, గంగన్‌పల్లి, కొండాపురం, పాతపాలెం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ గ్రామాల్లోని ప్రజలకు దీక్షా దివస్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 నవంబర్ 29న కేసీఆర్ సచ్చుడో తెలంగాణ తెచ్చుడో అంటూ ఆమరణ నిరాహార దీక్షకు కూర్చొని తన ప్రాణాలను సైతం లెక్క చేయక ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారని చెప్పారు. తెలంగాణను బంగారు తెలంగాణ చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ తన జీవితాంతం రాష్ట్ర ప్రజల కోసం కృషి చేస్తున్నాడన్నారు. దీక్షా దివస్ కార్యక్రమంలో గ్రామీణ ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పర్యటిస్తున్న విజయ్‌కుమార్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రేవల్లి మండల కేంద్రంలో నిర్వహించిన దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్

'దీక్షా దివస్'ను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్

రేవల్లి, నవంబర్ 28 : జిల్లా కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో గురువారం దీక్షా దివస్ సన్నాహక సమావేశం నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. శుక్రవారం ఉదయం 10గంటలకు దీక్షా దివస్ కార్యక్రమం ఉంటుందని ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సేనాపతి, రఘురామారావు, శివరాంరెడ్డి, బాలిశ్వర్‌రెడ్డి, మధు, రమేశ్, నిరంజన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఎత్తున తరలిరావాలి

గోపాల్‌పేట, నవంబర్, 28 : వనపర్తి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం పార్టీ నాయకులతో దీక్షా దివస్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గొర్రెల కాపరుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షులు బాలరాజు, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు తిరుపతి యాదవ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మర ఏర్పాట్లు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి టౌన్, నవంబర్ 28: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా దివస్‌కు నాగవరం వద్ద ఉన్న పార్టీ కార్యాలయం ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. సభా వేదిక, అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహం, కేసీఆర్ కటౌట్‌లు, ఆనాటి ఉద్యమ స్మృతులు, ఫొటో ప్రదర్శన తదితర ఏర్పాట్లను పట్టణ పార్టీ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మీడియా కన్వీనర్ అశోక్, బీఆర్ఎస్ నాయకులు ముద్‌సర్, అలీం, శివ, లక్ష్మణ్ పర్యవేక్షిస్తున్నారు. అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై దిక్షా దివస్‌ను విజయవంతం చేయాలని కోరారు.

ఆహార భద్రత కమిటీలు ముమ్మర తనిఖీలు చేయాలి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, నవంబర్ 28 : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లతో సహా హోటళ్లల్లో ఆహార నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్నారో లేదో ఆహార భద్రత కమిటీలు ముమ్మర తనిఖీలు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్టరేట్ లో ఆహార భద్రత కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఆహార భద్రత కమిటీ ప్రతి వారంలో నాలుగు, ఐదు చోట్ల తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తీసుకోవాలని, వసతి గృహంలో బియ్యంలో నాణ్యత చెక్ చేయాలని, బియ్యంలో పురుగులు ఉంటే వెంటనే ఆహార భద్రత కమిటీలు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జెడ్పీ సీఈవో యాదయ్య, డీఎంహెచ్‌వో శ్రీనివాసులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలితీసేందుకే..

విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకే జన విజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముఖి టాలెంట్ టెస్ట్‌లు దోహదపడతాయని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చెకుముకి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై చెకుముకి టాలెంట్ టెస్ట్ పత్రం బుక్‌లెట్‌లను విడుదల చేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, నరేందర్, యుగంధర్, హెచ్ఎం ఉమాదేవి, యూటిఎఫ్ రవిప్రసాద్‌గౌడ్ ఉన్నారు.

వేగంగా పూర్తి చేయాలి

వనపర్తి టౌన్, నవంబర్ 28 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో డేటా ఎంట్రీ ప్రక్రియ పత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఇతర అధికారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు డేటా ఎంట్రీ టార్గెట్‌లను పూర్తిచేయాలన్నారు. ప్రతిరోజూ 25 ఫారమ్‌లను డాటా ఎంట్రీ ఆపరేటర్లు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. తాళం వేసి ఇండ్లను మళ్లీ సందర్శించి వివరాలు నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

రైతు సంబురాలకు రైతులు కరువు

అమరచింత నుంచి కేవలం పది మంది రైతులు , అధికారులతో వెళ్తున్న బస్సు

అమరచింత, నవంబర్ 28 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలో గురువారం నుంచి మూడురోజులపాటు నిర్వహిస్తున్న రైతు విజయోత్సవ సంబురాలకు అన్నదాతల నుంచి స్పందన కరువైంది. అమరచింత మున్సిపాలిటీతోపాటు మండలంలో మొత్తం 14గ్రామాలకు గానూ ఏవో అరవింద్‌తోపాటు మరో ముగ్గురు ఏఈవోలు మండలం నుంచి యాభై మంది రైతులను తరలించేందుకు ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేశారు. కానీ రైతు సంబురాలకు వెళ్లడానికి రైతులు అంతగా ఆసక్తి చూపకపోవడంతో కేవలం పది మంది రైతులతో కలిసి అధికారులు సంబురాలకు తరలివెళ్లారు

పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేయాలి

- కలెక్టర్ సంతోష్

గద్వాల, నవంబర్ 28 : ఇంటింటి సర్వే వివరాలను ఆన్ లైన్ డేటా ఎంట్రీని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఇంటింటి సర్వే ఆన్‌లైన్ నమోదు ప్రక్రియపై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీని ఆపరేటర్లు తప్పులు దొర్లకుండా నిర్వహించేందుకు ఎన్యుమరేటర్లు తప్పనిసరిగా వారి దగ్గర ఉండి నమోదు చేయించాలని సూచించారు. అవసరమైతే ఆపరేటర్ల సంఖ్యను పెంచుకొని ప్రతి రోజూ సాయంత్రం వరకు పనులు చేపట్టాలన్నారు. డోర్ లాక్, ఇంటివద్ద అందుబాటులో లేకపోవడం, వలసలు వంటి కారణాల వల్ల అసంపూర్తిగా ఉన్న సర్వేను పూర్తి చేసేందుకు వారి ఫోన్ నెంబర్లు సేకరించి కాల్‌చేసి వివరాలు సేకరించి పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, అధికారులు కాంతమ్మ, శ్యాంసుందర్ ఎంపీడీవో, ఏపీవోలు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ నమోదును ఎప్పటికప్పుడు చేపట్టాలి

గద్వాల, నవంబర్ 28 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సేకరించే ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ఎప్పటికప్పుడు చేపట్టాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలు నగదు చెల్లింపులపై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న రైతుల పండుగ కార్యక్రమానికి ముందే ఇప్పటివరకు సేకరించిన ధాన్యానికి 30వ తేదీ లోగా డబ్బులు రైతుల ఖాతాల్లో జమయ్యేటట్లు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేందుకు లారీలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, పౌరసరఫరాల అధికారి స్వామికుమార్, మేనేజర్ విమల, కోఆపరేటివ్ అధికారి శ్రీనివాసులు, అదనపు డీఆర్‌డీవో నర్సింహులు పాల్గొన్నారు.

రైతులను తరలించేందుకు ఏర్పాట్లు

గద్వాల, నవంబర్ 28 : ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈనెల29, 30వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించే రైతు పండుగ, రైతు అవగాహన కార్యక్రమాలకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున రైతులను తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో వ్యవసాయశాఖ అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీడీవోలు, వ్యవసాయశాఖ అధికారులు, ఏపీఎం లు తమ తమ మండలాల్లో క్లస్టర్ల వారీగా రైతుల జాబితాను సిద్ధం చేసి సకాలంలో కార్యక్రమానికి చేరుకునే విధంగా వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు, భోజనవసతి కల్పిస్తూ సురక్షితంగా సభకు తరలించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఎస్‌డీసీ శ్రీనివాస రావు వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

అక్రమ అరెస్టులతో బీఆర్ఎస్వీ పోరాటాలను ఆపలేరు

- బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

గద్వాల అర్బన్/గద్వాల రూరల్, నవంబర్ 28 : అక్రమ అరెస్టులతో బీఆర్ఎస్వీ పోరాటాలను ఆపలేరని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య అన్నారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్ట్‌కు నిరసనగా అంబేద్కర్ చౌక్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యకృతంగా జరుగుతున్న పుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ సంక్షేమ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టి నిరసన తెలిపితే రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేసి కేసులు పెట్టి రిమాండ్‌కు తరలించడం దేనికి సంకేతమన్నారు. రాష్ట్రంలో పాఠశాలల వ్యవస్థ, విద్యార్థుల సమస్యల పై నిత్యం పోరాడే బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టు అప్రజాస్వామికమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ పాలమూరు యూనివర్సిటీ కన్వీనర్ గడ్డం భరత్ బాబు, ఖజావళి, మాధవ్, ఓంకార్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న న్యాయాధికారి మిథన్‌తేజ

అలంపూర్ చౌరస్తా, నవంబర్ 28 : మత్తుపదార్థాలకు, మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని అప్పుడే విద్యార్థులు అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి మిథున్ తేజ అన్నారు. గురువారం అలంపూర్ మండలంలోని బుక్కాపురం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయధికారి మాట్లాడుతూ విద్యార్థుల కదలికలను పాఠశాలలో ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేశ్‌కుమార్, న్యాయవాదులు తిమ్మారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నాగరాజు యాదవ్, గజేందర్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

వైద్యం వికటించి రోగి పరిస్థితి విషమం

- గుట్టుగా కర్నూల్‌కు తరలింపు

గద్వాల అర్బన్, నవంబర్ 28 : డాక్టర్ల నిర్లక్ష్యంతో వైద్యం వికటించి రోగి పరిస్థితి విషమంగా మారిన ఘటన జిల్లాలో చోటు చేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు వైద్యం కోసం ఓ రోగి వచ్చాడు. అయితే అతనికి డాక్టర్లు సర్జరీ చేసే క్రమంలో ఇచ్చే మత్తు ఇంజక్షన్ వికటించడంతో రోగి పరిస్థితి విషమంగా మారింది. దీంతో పేషెంట్‌ను కర్నూల్‌కు రెఫర్ చేసి తరలించినట్లు తెలిసింది. దీనిపై డాక్టర్లను ఫోన్‌లో వివరణ కోరగా స్పందించలేదు. దీనిపై డీఎంహెచ్‌వో సిద్ధప్పను సంప్రదించగా వైద్యం వికటించి రోగి పరిస్థితి విషమంగా మారినట్లు తన దృష్టికి వచ్చింది. దీనిపై విచారణ చేస్తున్నాం, వివరాలు సేకరించి దవాఖా నపై, డాక్టర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

వనపర్తి టౌన్, నవంబర్ 28: మదనాపురం గురుకుల పాఠశాల విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపించి విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని ఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, జీవీఎస్, ఎంఎస్ఎఫ్, బీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గురుకుల విద్యార్థి మృతిపై విద్యార్థి సంఘాల నేతలు కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ విద్యార్థి మృతిపై అనేక అనుమానాలు వ్యకమవుతున్నాయని, విద్యార్థి మృతిపై సమగ్రమైన విచారణ చేసి మృతికి కారకులైన అధికారులను విధుల నుంచి తొలగించాలని, విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విద్యార్థి సంఘాల నేతలు ఆది, పవన్‌కుమార్, రాజ్‌కుమార్ నాయక్, గణేశ్, పరశురాం, శివనాయక్, రాము, మొగిలి, కుమార్, గోపి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థి ఐక్య కార్యాచరణ నేతలు

మద్యం తాగి వాహనాలు నడపడంతోనే అధిక రోడ్డు ప్రమాదాలు

మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

- ఎస్పీ రావుల గిరిధర్

మదనాపురం, నవంబర్ 28 : మద్యం తాగి వాహనాలు నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం కొత్తకోట పోలీస్‌స్టేషన్‌లో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, సీఐ రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించి ప్రైవేట్ డ్రైవర్లకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అప్పుడే ప్రమాదాల సంఖ్యను తగ్గించగలుగుతామన్నారు. ఎవరైనా రోడ్డు ప్రమాదాలు, హార్ట్‌ఎటాక్, ఫిట్స్, కరెంట్ షాక్‌కు గురైనప్పుడు అత్యవసర సమయంలో అందించే సీపీఆర్ అవగాహన కల్పించారు. అనంతరం డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించారు. కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఇంటర్‌సెప్ కంపెనీ ప్రాజెక్టు మేనేజర్ దీపమాదియా, ఎస్సై మంజునాథ్‌రెడ్డి, పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, పెద్దమందడి ఎస్సై యుగేంధర్‌రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆపరేషన్ మేనేజర్ సంతోష్‌కుమార్, ఫ్రూట్ ఆఫీసర్ తేజ రూప్ సింగ్, ఆయా శాఖల అధికారులు, పోలీసులు, విద్యార్థులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి

- ఎస్పీ తోట శ్రీనివాస రావు

గద్వాల అర్బన్, నవంబర్ 28 : జిల్లాలో ప్రాపర్టీ నేరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, విచారణ, దర్యాప్తు పూర్తి అయిన కేసుల్లో నిందితుల అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలని ఎస్పీ శ్రీనివాసరావు పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయం జిల్లా పోలీస్ అధికారులతో గురువారం నెల వారి నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌ల వారీగా గత నెలలో నమోదైన కేసులు, యూఐలో ఉన్న కేసులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులు త్వరగా పరిష్కరించేలా కృషి చే యాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ గుణశేఖర్, డీఎస్పీ సత్యనారాయణ, ఎస్బీ సీఐ నాగేశ్వర్‌రెడ్డి, అలంపూర్, గద్వాల, శాంతినగర్ సీఐలు రవిబాబు, శ్రీనివాస్, టాటా బాబు, ఆర్ఐ వెంకట్ పోలీసులు పాల్గొన్నారు.

13 మంది టీచర్లు తాత్కాలిక బదిలీ

అయిజ, నవంబర్ 28 : అయిజ మండలంలోని వివిధ పాఠశాలల్లో అదనంగా ఉన్న 13 మంది ఉపాధ్యాయులను ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్న పాఠశాలలకు తాత్కాలికంగా బదిలీ చేసినట్లు ఎంఈవో రాములు తెలిపారు. గురువారం తాత్కాలిక బదిలీ అయిన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో విధుల్లో చేరినట్లు ఎంఈవో పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాల ప్రాథమికోన్నత పాఠశాలకు పట్టణం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులను తాత్కాలికంగా నియమించినట్లు ఆయన తెలిపారు. అవసరమైన పాఠశాలల్లో తాత్కాలికంగా ఉపాధ్యాయుల కొరత తీరనుందని ఆయన పేర్కొన్నారు.

ఆహార కమిటీ సభ్యులు తిన్నాకే విద్యార్థులకు వడ్డించాలి

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి

- జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి

గోపాల్‌పేట,నవంబర్ 28 : వసతి గృహంలో ఆహార కమిటీ సభ్యులు తిన్నాకే విద్యార్థులకు భోజనం వడ్డించాలని జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. గురువారం గోపాల్‌పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల , బాలుర వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక నుంచి వసతి గృహంలో సంక్షేమ అధికారి , ఆహార కమిటీ సభ్యు లు తిన్నాకే విద్యార్థులకు భోజనం వడ్డించే చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహలకు సరఫరా అయ్యే బియ్యం కూరగాయాలు నాణ్యతలో రాజీ పడ్డొదన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు తాగడానికి వంట చేయడానికి ఫిల్టర్ నీటిని మాత్రమే ఉపయోగించాలని వంట గది ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని సిబ్బందికి చూచించారు. స్టాక్ రిజిస్టర్ నిర్వహణ సరి గా లేకపోతే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో వసతి భవన సంక్షేమ అధికారులు జీవిత, రమేశ్ గౌడ్, వసతి భవనం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

అమరచింత, నవంబర్ 28 : కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభుస్వామి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ డిమాండ్ చేస్తూ గురువారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగులకు ఆసరా పింఛన్లు రూ.4వేల నుంచి రూ.6 వేల పెంచి జనవరి నుంచి అందజేస్తామని హామీ ఇచ్చారని ఇప్పటి వరకు దానిని అమలు చేయలేదని, ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాక్ పోస్టుల్లో దివ్యాంగులకు అవకాశం కల్పించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యల పరిష్కారానికి నవంబర్ 30 నుంచి వారంరోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతాన్నమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు బ్రహ్మయ్యాచారి, ప్రధాన కార్యదర్శి ప్రభుదాస్, నాయకులు గట్టన్న ఉన్నారు.

నూతన డీఈవోగా బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ ఘని

వనపర్తి టౌన్, నవంబర్ 28 : వనపర్తి జిల్లా నూతన విద్యా శాఖ అధికారిగా మహ్మద్ అబ్దుల్ ఘని గురువారం బాధ్యతలు చేపట్టారు. డీఈవో కార్యాలయంలో సాహితీ కళావేదిక సభ్యులు శాలువాతో సన్